మనసును కాటేసిన మమత



శ్రీమధుర్‌జీ

రంగ్...రంగ్...రంగ్.

నన్ను సాదరంగా ఆహ్వానిస్తూ మా ఆఫీసు గడియారం పదిగంటలు కొట్టింది 'హమ్మయ్య సకాలంలో రాగలిగాను' తృప్తిగా నిట్టూర్పు విడిచి- రిజిష్టరులో సంతకం గెలికి సీట్లో కొచ్చాను ఆఫీసరుగారి గదిలో అప్పుడే ఫోన్ రొదపెడుతోంది—వారి వునికిని ఆఫీసు వారందరికి తెలియచేస్తూ.

"'యముడు' అప్పుడే తగలడ్డాడన్న మాట"—యల్డీసి రమణారావు విసురు.

'తగలడక కొంప దగ్గర ఛస్తాడా పెళ్ళామా? పిల్లలా?'— ఆచారి జవాబు

వారి విసుర్లకు చిన్నగా నవ్వుకుంటూ, నాలుగురోజుల క్రిందట వదిలి వెళ్ళిన ఫైలందు కున్నాను—ఈ రోజు కూడా పూర్తికాకపోతే 'యము'డివ్వబోయే వార్నింగ్స్ గుర్తుకు తెచ్చుకుంటూ

'ఎప్పుడొచ్చావోయ్ మధూ వూర్నుంచి—'

'ఊరికే చూట్టమేనా సెటిల్‌గట్రా అయిపోయిందా—'

'అయితే త్వరలోనే మాకు పప్పన్నం పెడతావన్నమాట—'

ఆచారి, రమణారావు, శేఖరం ప్రశ్నలవర్షం కురిపించారు

'నేను వూరికి వెళ్ళింది పెళ్ళిచూపులకని మీరెందుకనుకున్నారు —'' తెలివిగా క్రాస్ ఎక్జామిన్ చేశాను చిరునవ్వుతో

"మరి — పెళ్ళికాని నీలాటి యోగ్యుడయిన కుర్రవాడు — పెళ్ళి చూపులకు కాక శోభనానికి వెడతాడటోయ్ ఏకంగా --"

ఆచారివిట్టుకు ఆఫీసు జనమంతా పగలబడి నవ్వారు — టైపిస్టు నీరజతోసహా నేనూ వాళ్ల నవ్వులతో శృతి కలపక తప్పిందికాదు

"సార్! మిమ్మల్ని అయ్యగారు వెంటనే రమ్మన్నారు —" ఫ్యూన్ రంగన్న ఆచారికి 'అరెస్టు వారంట్' తీసుకవచ్చాడు

పొంగుమీద నీళ్లు చల్లినట్లుగా నవ్వులు ఆగిపోయాయి.

ఆచారి పులిబోనులోకి అడుగు పెడుతున్న జింకపిల్లలా ఆఫీసరుగారి గదిలోకెళ్లాడు

ఆఫీసరుగారి కేకలు గదిదాటి హాల్లోకూడా వినబడుతున్నాయి

పది నిముషాల తర్వాత — ఆచారి వాడిన ముఖానికి చిరిగిన నవ్వును బలవంతంగా అతికించు కోటానికి వ్యర్ధ ప్రయత్నంచేస్తూ బయటకు వచ్చాడు.

'ఏంగురూ! ఏమా కేకలు —' నారాయణ అడిగాడు

'కేకలా ?! కాదు గురూ జోకులు--' నవ్వుతూ ఆచారిచ్చిన జవాబు

'అమ్మో ఆచారీ! జీవితంలో త్వరగ

పైకొస్తావ్. ' ఆచారి గడుసుతనాన్ని మనసు లోనే అభినందించాను.

రెండు గంటలపాటు ఆఫీసులో నిశ్శబ్దం రాజ్యం చేసింది.

'సార్'—

ప్యూన్ రంగన్న పిలుపుకు ఫైల్లోంచి తల పైకెత్తాను

'మీకోసం యెవరో పెద్దమనిషి వచ్చారు— బయట విజిటర్స్ రూములో వున్నారు—'

'నాకోసమా ?!'

'అవున్సార్ — మీవూరు, పేరు గూడ చెప్పారు—' రంగన్న వెళ్లిపొయ్యాడు

ఈ పట్నంలో నాకోసమొచ్చే పెద్ద మనిషి ఎవరబ్బా...? ఆఫీసు పనిమీద వచ్చేవారెవ్వరూ నా సీటు వర్క్ గురించి రారు — నాది పబ్లిక్‌కు సంబంధించిన వర్క్‌కాదు కాబట్టి. పోనీ — ఈ వూళ్లోని చుట్టాలు, పక్కాలా అనుకుందా మన్న — వారెవరూ లేరు ఊరిదగ్గర్నుంచా అనుకున్నా నిన్ననేగా వూర్నుంచి వచ్చాను . మరా పెద్దమనిషి యెవరై వుంటారో—?

నిజం చెప్పొద్దూ—ఆ వచ్చిన పెద్దమనిషిని కలుసుకోవాలని మనసు కాస్తంత వేగిరపడింది . పది నిమిషాల్లో వ్రాస్తున్నది ముగించి — యింటర్వెల్లే కాబట్టి విజిటర్స్ రూముకేసి నడిచాను

నా మనసు వెంటనే ఆ వ్యక్తిని పసి గట్టింది

ఆ వ్యక్తికి దాదాపు అరవైఏళ్ల వయస్సుంటుంది తెల్లని పంచె, లాల్చీ, కండువా వేసుకున్నాడు. మనిషిలో తెలుగుదనం, ముఖంలో నిజాయితీ కొట్టవచ్చినట్లుగా కనబడుతున్నాయి. మనసులోని సౌమ్యత కళ్లజోడు వెనుకనుండి తొంగిచూస్తోంది ఒక్కసారి చూస్తేచాలు— మనసువిప్పి మాట్లాడాలనిపించేలా సౌజన్య మూర్తిలా వున్నారాయన

''నమస్కారం. నాపేరే మధు మీరు..''

''నమస్కారం బాబూ ... మీరేనా మధుగారు రండి రండి మీ గురించే వచ్చాను మీతో ఓ పదినిమిషాలు మాట్లాడాలి యిప్పుడు మీకు వీలవుతుందా. .'' ఆహా...ఏమి సౌజన్యం—

'పదండి . . అలా క్యాంటీన్‌దాకా వెళ్లి తీరిగ్గా మాట్లాడుకుందాం—ఈ అరగంటా మాకు యింటర్వెల్లే—'

'చాల సంతోషం ..పదండి వెడదాం-'

ఇద్దరం క్యాంటీన్ వైపు నడిచాము క్యాంటీన్‌లో ఓ మూలగా కూచున్నాము మాట్లాడుకోటానికి వీలుగా కాఫీలకు ఆర్డరిచ్చాను

'బాబూ! మీకన్నా బాగా పెద్దవాణ్ణి . అందుకే 'బాబూ!అని పిలుస్తాను—మీ కభ్యంతరం లేకుంటే—'

'అయ్యో దాన్దేముంది—మీరు పెద్దవారు అలానే పిలవండి మీయిష్టం—'

ఎందుకో చెప్పలేనుగాని—ఆ పెద్దమనిషి మొదటి చూపులోనే, మాటలోనే—నా మనసును చిత్రంగా ఆకట్టుకున్నాడు.

కాఫీలు వచ్చాయి.

'తీసుకోండి—' వారికందించాను

'బాబూ...ఇప్పుడు మీ దగ్గరకు ఆడపిల్ల తండ్రిగా వచ్చాను నా పేరు—కుటుంబరావు ముప్పై ఏళ్లు టీచరుగా చేసి రిటైరయ్యాను. ధనం మెచ్చే సంపద మిగుల్చుకోలేక పోయినా— అంతకన్నా విలువైన—నా మనసుకు నచ్చిన శిష్య సంపద మిగుల్చుకున్నాను. ఓ కొడుకూ... ఓ కూతురు. కొడుకు బ్యాంక్‌లో ఆఫీసరు. అమ్మాయిని కూడా గ్రియ్యేదాకా చదివించాను ఇక తండ్రిగా ఆ అమ్మాయి పెళ్లి బాధ్యత మిగిలింది. కట్న కానుకలు కళ్లు చెదిరేలా కాకున్నా—నాకు చేతనయినంతవరకు యిచ్చుకో గలను...మీ గురించి అన్ని వివరాలూ తెలుసు కున్నాను ... చూడు బాబూ...నేను యిలా రావటం నీకు ఆశ్చర్యంగా వుందా ? ఈ పెళ్లిళ్ల పేరయ్యలూ, వీరయ్యలూ నాకు నచ్చరు వారిలాగా ఉన్నది లేనిది చెప్పటం నాకసహ్యం. . అందుకే నేనే స్వయంగా వచ్చాను. చూశాను నీ ముఖం చూస్తేనే నాకు కడుపు నిండి పొయ్యింది—'

ఆశ్చర్యంగా వారు చెపుతున్నది వింటు న్నాను.

'అదేంటి బాబూ . కాఫీ చల్లారిపోతోంది తాగెయ్యి '

కంగారుగా కాఫీ గ్లాసందుకున్నాను.

'బాబూ .. ఇదిగో అమ్మాయి ఫోటో . వీలు చేసుకుని ఆదివారం ఉదయం ఈ అడ్రసుకు రాగలవా ... ఒకసారి అమ్మాయిని చూసి—నచ్చితే మిగతా విషయాలు మాట్లాడుకుందాం పెద్దలను పిలిపించి . . ఏమంటావు ?'

కుటుంబరావుగారు ఫోటో అందించారు

అంతే !!

ఆ ఫోటో వైపు అలానే చూస్తుండి పొయ్యాను. అందాన్నంతా ఒకచోట కుప్పపోసి నట్లుగా వుందా రూపు చిరునవ్వులు చిందించే ఆ చూపు . . తెలివెన్నెలలు కురిపించే ఆ రూపు.

కుటుంబరావుగారు నన్నే గమనిస్తున్నందు వలన కొంచెం సిగ్గుపడ్డాను

'బాబూ ! తండ్రిగా నే చెప్పకోకూడదుగాని మా శారద సాక్షాత్తూ మహాలక్ష్మి...ఏ యింట కాలుపెట్టినా ఆ యింట సిరులు కురియ వలసిందే '

శారద . శారద

ఎందుకో పేరుకూడా నా మనసుకు నచ్చింది. ఫోటో చూడకుంటే — ఒకవేళ అమ్మాయిని చూడటం ఎగవేసేవాణ్నేమో—కానీ, ఫోటో చూసింతర్వాత యిక ఆదివారం కోసం ఎదురుచూడక తప్పిందికాదు

''ఏం బాబూ !... నువ్వు నా ప్రతిపాదనకు జవాబివ్వలేదు ?'

'వస్తానండి ఆదివారం వుదయమే తప్పకుండా వస్తాను '

'సంతోషం బాబూ .. చాల సంతోషం. ఆ దేవుడు చల్లగా చూస్తే నేను కోరుకున్నట్లే జరుగుతుంది '

కుటుంబరావుగారి కనుకొలుకుల్లో ఆనంద భాష్పాలు. ఎందుకో నా మనసు ఆ దృశ్యాన్ని చూసి ఆర్ద్రమయింది కన్నతండ్రి మనసులో కన్నకూతురు సుఖంకోసం ఎంతటి తపన !

'బాబూ ! యిదిగో అడ్రసు — '

అడ్రసు చీటి అందించి లేచాడు

'బాబూ ! తప్పక వస్తావు కదూ . నమస్తే ... యిప్పటికి శెలవు తీసుకుంటాను' చేతులు జోడించాడు.

'అయ్యో ... పెద్దలు మీకిది తగదు .. నమస్తే. . ' వారిస్తూ నాకు తెలియకుండానే చేతులు జోడించాను.

కుటుంబరావుగారు కనుమరుగయ్యేదాకా చూసి . జేబులోనుండి ఫోటో తీశాను — తనివితీరా చూడటానికి

శారద ... శారద .

ఎంత చక్కని రూపు ఎంత తియ్యని చూపు ...

సీట్లో కూర్చుని క్యాలండర్ వంక చూశాను

అమ్మో — యింకా మూడు రోజులుంది ఆదివారం

ఇక ఆ రోజంతా పనిచేస్తే ఒట్టు —

ఎన్నిసార్లు గడియారంకేసి చూశానో — పాడుకాలం ఎంతకూ కదిలిచావదేం

నిజమే — క్షణాలు యుగాలంటే యిదే కాబోలు —

* * *

ఆదివారం —

ఎనిమిది గంటలు కూడా కాకమునుపే ట్రిమ్‌గా తయారయ్యాను క్రీం కలర్ షర్ట్ వైట్ ప్యాంట్‌మీద టకప్ చేసి — తళతళ మెరిసే షూ వేసుకున్నాను. కళ్లకు లైట్‌కూల్ గాగుల్స్ పెట్టుకుని — నిలువుటద్దంలో చూసు కుంటే — వండర్ — నా ప్రతిబింబం నాకే ముద్దొచ్చింది బహుశా . పెళ్లి కళ కాబోలు—!

తృప్తిగా నిట్టూర్చి — జేబులో భద్రంగా దాచుకున్న శారద ఫోటో తీశాను ఆ ఫోటో మళ్లీ మళ్లీ కళ్లతో చూడవసరం లేనంతగా గుండెలో గాఢంగా ముద్రించేసుకున్నా —

వెన్నెలలు కురిపించే ఆ కళ్లు —

అద్దాల్లా మెరిసే చెక్కిళ్లు —

సంజరంగుల్ని సంతరించుకున్న ఆ ఒళ్లు —

నేను శారదను చూసి 'ఊఁ' అంటే — అంత అందం జీవితాంతం నాదే — అవును నాదే ఆ ఊహకే పరవశించిపోయాను. అమ్మో,

నాన్నలు నా కోరిక ఎప్పుడూ కాదనరు కట్న కానుకల ఆశలు నాకూ లేవు — వారికీ లేవు.

ఇక ఆ అందమైన ఊహ నిజం కావటానికి అడ్డం మిగిలిందల్లా కేవలం నేను సరేనని తలూపటమే.

మనసులోని ఆనందం పెదవులమీద పాటగా ప్రాకింది.

ఊహాలలోని సంబరం ముఖం మీద చిరునగవుగా మారింది ఫోటో మళ్లీ జాగ్రత్తగా జేబులో దాచుకున్నా.

కుటుంబరావుగారు పొరపాటుగా మరిచి పొయ్యారో — కావాలనే వదిలివెళ్లారో — కాని శారద ఫోటో అప్పుడే అల్లిబిల్లిగా నా గుండెలో గూడుకట్టి అందులో కాపురంకూడా పెట్టేసింది

'నాట్ ఎ స్వీట్ హార్ట్ —'

నాకెందుకో హఠాత్తుగా కుటుంబరావుగారి సౌజన్యం, వారి కళ్లలో తొంగిచూసే మమకారం, మాట తీరులో, చిరునవ్వుతో వెల్లివిరిసే సంస్కారం గుర్తుకువచ్చాయి

ఒక్కసారి చూస్తే చాలు జీవితాంతం గుర్తుండే గొప్పతనం వుందా ముఖంలో. ఇక ఆ తండ్రి కని, పెంచి, పెద్దచేసి, విద్యా సంస్కారాలు నేర్పిన శారద మనసెలాంటిదో .

గులాబీ మొక్క గులాబీని పూయక ఉమ్మెత్తల్ని పూస్తుందా?!

రూముకు తాళంవేసి, అబిడ్స్ సెంటర్‌లో బస్సెక్కి చిక్కడపల్లిలో దిగాను—బస్సుకన్నా వేగంగా పరిగెడుతున్న చిలిపి మనసు నదుపులో పెట్టుకుంటూ జేబులో నుండి అడ్రసు చీటి తీసి చూసుకున్నాను చీటితో పాటు ఫోటో కూడా వచ్చింది—నా కోసమేగా మీరు వస్తున్నదని చిరునవ్వుతో ఆహ్వానిస్తూ

వెంకటేశ్వరస్వామి దేవాలయందాటి — ఓ అర ఫర్లాంగు ముందుకు నడిచి—ఎడమ వైపుకు తిరిగి యింటినెంబరు చూసుకున్నాను. అదే యిల్లు గేటుప్రక్కనే బోర్డు వ్రేలాడుతోంది 'శారదా మందిరం'

నాలుగు గదుల చక్కటి డాబా యిల్లు చక్కగా చూడముచ్చటగా వుంది ఇంటిముందు నందివర్ధనం, గులాబీలు, చేమంతులు నిండుగా, కనువిందుగా పూసి—ఆహూతులకు స్వాగతాలు పలుకుతున్నాయి గేటు మీదుగా ఆర్చిపైనపాకి విరగబూసిన కాగితంపూలు పిల్లగాలి చల్లని స్పర్శతో పులకరించి—తన క్రిందుగా వెళ్లిన వాళ్లకు పుష్పాభిషేకం చేస్తోంది.

మొత్తానికి ఇల్లు, ఇంటి వాతావరణం ప్రశాంతంగా వుంది

నేను కాలుపెట్టి కొన్ని క్షణాలయినా గడవకుండానే లోపల్నుండి కుటుంబరావు వచ్చారు తెల్లటి పాల నురుగులాటి జుబ్బా, పంచ, కండువాతో హుందాగా, నిండుగా వున్నారు. ముఖం నిండా వెల్లివిరిసే ప్రశాంతత.

మనసు కాటేసిన మమత

'రా బాబూ . రా...నీ కోసమే ఎదురు చూస్తున్నా—' సాదరంగా ఆహ్వానించారు ఆ ఆహ్వానం పెళ్లి చూపులకు వచ్చిన వారిని ఆహ్వానించినట్లుగా లేదు—ఆత్మీయుల నాహ్వానించి నట్లుగా వుంది

'నమస్కారం—'

'రా బాబూ...రా యిలా కూర్చో సరస్వతీ సరస్వతీ ! . . వెంటనే ఓ సారిలా రా...' ఇంట్లోకి కేకేశారు

ఆమె వచ్చింది. యాభైఏళ్ల ముత్తయిదువ నొసట కాసంత కుంకుమబొట్టు పచ్చని పసిమి ఛాయ. ఆదిలక్ష్మిలా వుంది

కానీ .కానీ ఆ కళ్లలో ఏదో దిగులు వ్యక్తీకరణకందని గుబులు

'ఇదిగో సరస్వతీ! మన శారదను చూడటానికి రమ్మని నేస్నేహంగా ఆహ్వానించానే .ఆ అబ్బాయ్ . మధు ..చూడు ఎంత బుద్ధిమంతుడిలా వున్నాడో .. మన శారద ఈ అబ్బాయికి. తప్పకుండా నచ్చుతుంది. ఆఁ నచ్చక పోవటానికి అమ్మాయికేం తక్కువ చదువా సంస్కారమా అందమా ఏం సరస్వతీ పలకవేం నే చెప్పేది వినబడుతుందా . . బాబూ . అన్నట్లు నా ఆనందంలో మరిచాను— ఈవిడ నా భార్య సరస్వతి '

'నమస్కారం — '

'న . . నమస్కారం బాబూ' ఆవిడ గొంతులో దాచుకున్నా దాగని దుఃఖం తొంగి చూసింది కళ్లల్లోని తడికనబడకుండా కొంగుతో కళ్లద్దుకుంది

హఠాత్తుగా నా గుండెల్లో గుబులు ఇదేమిటి .. ఈవిడ పరిస్థితి యిలా వుంది . మనసు ఏదో కీడు శంకించింది కానీ—క్షణాల్లో సర్దుకున్నాను — ఆమే సర్దుకుంది



'చూడు సరస్వతీ ! అబ్బాయికి కాఫీ, టిఫిన్లు పంపి — అమ్మాయిని తయారుచెయ్యి— ఊఁ ... త్వరగా . అవతల వర్జ్యం వస్తుంది అవసరానికి అబ్బాయైనా యింట్లో లేడూ ఆదివారమూ ఆఫీసు గొడవలేనా ఏం బాబూ ! అలా ముభావంగా వున్నావు — నే మాటలతో విసిగిస్తున్నానా ?'

'అబ్బే . అదేం లేదండి !'

కుటుంబరావుగారు ఏవేవో మాట్లాడు తున్నారు తన వుద్యోగం సంగతులు, రాజకీయాలు, వరకట్నాలు, ఆడపిల్లల పెళ్లిళ్ల సమస్యలు — అనర్గళంగా మాట్లాడుతున్నారు అన్నీ యధాక్షర సత్యాలే. జీవితాన్ని, సాహిత్యాన్ని, సామాజిక పరిస్థితుల్ని బాగా మధించిన వ్యక్తి లాగా సాధికారంగా మాట్లాడుతున్నారు

నేను కేవలం శ్రోతనే చెవులు వింటున్నా మనసు మరోచోట వుంది

సరస్వతమ్మగారు కాఫీ, టిఫిన్లు యిచ్చి వెళ్లారు. మాట్లాడుతూనే పూర్తిచేశాము హాల్లోని గడియారం తొమ్మిది కొట్టింది

'సరస్వతీ ! వర్జ్యం వస్తుంది యిక అమ్మాయిని తీసుకురా !'

నా కళ్లు గుమ్మంమీదే అతుక్కున్నాయి గుమ్మానికి అడ్డంగా తెర తెర కదలిక కొరకు మనసు వురకలు వేస్తోంది

క్షణాలు గడుస్తున్నాయి భారంగా

'సరస్వతీ ! యింకేం ఆలశ్యం త్వరగా తీసుకురా శారదను '

మరికొన్ని క్షణాలు గడిచాయి — బరువుగా క్షణాలా ? నిజానికవి యుగాలు —

తెరకొద్దిగా ప్రక్కకు తొలగింది అంతే ! నాలో వుత్సాహం పెరిగి పెరిగి—పొంగుమీద నీళ్ల చల్లినట్లుగా చప్పన చల్లారింది

సరస్వతి ! !

ఆమె ముఖంలో ఆందోళన

చెక్కిళ్లమీద జారటానికి సిద్ధంగా వున్న కన్నీళ్లు

నా గుండె వేగం పెరిగింది

'మీరోసారి యిలా లోపలికి రండి —' సరస్వతిగారి కంఠంలో అభ్యర్థన, దిగులు, దుఃఖం

'ఏమిటే ఏం జరిగింది క్షమించు బాబూ క్షణాల్లో వస్తా—'

కుటుంబరావుగారు, సరస్వతమ్మగారు ఆందోళనగా లోపలికెళ్లారు తెర మూసుకుంది.

నాకెందుకో అసహనంగా, భయం భయంగా కూడా వుంది

ఇదేమిటి శుభమా అని పెళ్లిచూపులకు వస్తే — ఆమెగారి కన్నీళ్లేమిటి — ఈ ఆందోళన లేమిటి .? మనసు పరిపరి విధాల ఆలోచిస్తోంది

నా ఆలోచనలను భగ్నంచేస్తూ - కుటుంబ రావుగారు సుడిగాలిలా విసురుగా బయటకు వచ్చారు. చేతిలో కాగితం గాలికి రెపరెప

బాడుతోంది — ఆందోళనతో వేగిరపడుతున్న నా మనసులా —

'బాబూ...నా కొంప మునిగింది బాబూ...' గట్టిగా ఏడుపు మొదలెట్టాడు తలను చేత్తో బాదుకుంటూ. సరస్వతిగారు కన్నీళ్లు తుడుచుకుంటూ బిక్కమొగంతో దీనంగా నుంచున్నారు. విషయం నా కర్థంకాక వెర్రిచూపులు చూస్తూ కూర్చున్నాను.

'బాబూ... అది... ఆ పాపిష్టిముండ మా గుండెల్లో చిచ్చురగిల్చి వెళ్లిపొయ్యింది బాబూ... కులమూ, గోత్రమూ లేనివాణ్ణి ప్రేమించి — వాణ్ణే పెళ్లి చేసుకుంటానని వెళ్లిపోయింది బాబూ... కని, పెంచి, చదువు, సంస్కారం నేర్పించినందుకు — అది మాకీ తలవంపుల్ని, కడుపుకోతను మిగిల్చి వెళ్లిపోయింది బాబూ... ఇదిగో బాబూ... అది మాకు మిగిల్చిన జ్ఞాపకం —' ఏడుస్తూ కాగితం చూపించారు.

కుటుంబరావుగారు గుండెలు బాదుకుంటూ చెపుతున్నవి నాకు ఒక్కొక్కటే అర్థమయ్యాయి. అంటే శారద... శా...ర...ద తనకు నచ్చిన వానితో వెళ్లిపొయ్యిందన్న మాట —

'చూడు బాబూ... అది వ్రాసిన ఈ

నిరోద్‌తో...
తొలి బిడ్డ పుట్టేముందు, మధుర క్షణాల సుఖ,
సంతోషాలను అనురాగంతో పంచుకోండి



మీకు అవశ్యంగా తోచినప్పుడు
మీరు ఏకత్వంలో తన్మయం
చెంద సహకరించగలదు
నిరోధ్: తొలి బిడ్డ యీ మహత్తర
మైన ప్రకృతి ప్రపంచంలో కనులు
తెరచి కాలిడ, మీ కోరికకు అనువుగా
తగిన కాల వ్యవధిని, అవకాశాన్ని
సమకూర్చగలదు.

నిరోధ్ వాడండి
సుఖప్రదమైన, నిశ్చింతమైన
వైవాహిక జీవితానికి



డిస్ట్రిబ్యూటర్లు: బ్రూక్ బాండ్, లిప్టన్, హిందుస్తాన్ లీవర్, ఐ.టి.సి., టాటా ఆయిల్ మిల్స్, యూనియన్ కార్బైడ్, ఐడిపిఎల్, స్మిత్ స్టానీ స్ట్రీట్, ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్, భారత్ పెట్రోలియం మరియు అరసన్ మ్యాచ్ ఇండస్ట్రీస్.

davp 84/42

మనసు కాటేసిన మమత

కాగితంముక్క చూశు ఈ నాలుగక్షరాలతో అది యిన్నేళ్ల బంధం తెంచుకవెళ్లింది బాబూ '

అంత పెద్దమనిషి అలా చిన్నపిల్లాడిలా ఏడుస్తుంటే . నాకూ కన్నీళ్లు తిరిగాయి

'క్షమించు బాబూ.. నీకు కష్టం కలిగించాను. శారదను చూపుతానన్నాను యింకెక్కడి శారద . యిదిగో యిదిగో—'

పిచ్చిగా కాగితంవైపే చూస్తూ ఏడుస్తున్నారు.

'క్షమించండి . మీరోసారి బయటకు వస్తారా ..'

తలయెత్తి చూశాను ప్రక్కన పాతికేళ్ల యువకుడు అతనితోపాటు బయటకు వచ్చాను.

'క్షమించండి.. నా పేరు ప్రభాకర్. కుటుంబరావుగారి అబ్బాయిని. బ్యాంక్ లో ఆఫీసరుగా చేస్తున్నాను '

తండ్రి కూతురుకోసం అలా గుండెలు బాదుకుంటుంటే శారద అన్నయ్యనంటూ యింత నిబ్బరంగా వున్నాడేం. . అసలేం జరగ నట్లు నాకు ఆశ్చర్యమేసింది.

'మీరు ఆశ్చర్యపోతున్నట్లు నేను శారద అన్నయ్యనే తల్లిదండ్రుల్ని ఎదిలి, పరువు మర్యాదల్ని విడిచి . ఎవరినో ప్రేమించానంటూ వెళ్లిన శారద అన్నయ్యనే—'

'మరి .?!'

'కానీ .. శారద లేచిపోయింది యిప్పుడు కాదు . ఐదేళ్ల క్రిందట —'

'ఆఁ !!!'— నాకు నోటమాట రాలేదు

'మా నాన్నగారు శారదను ప్రాణంలో ప్రాణంగా పెంచారు. దానికోసం బంగారంలాటి సంబంధం తెచ్చారు సరిగ్గా వారు పెళ్లి చూపులకు వచ్చినప్పుడే — అది ఓ వుత్తరం ముక్క వ్రాసి వెళ్లిపోయింది తనకు నచ్చినవానితో ఆ అవమానాన్ని, బాధను తట్టుకోలేక తీవ్రంగా 'షాక్' తిన్నారు దాంతో యిప్పటికీ తన కన్న కూతురుకు సంబంధాలు 'యిలా' వెతుకుతునే వున్నారు '

అంతటి సౌజన్యం మూర్తీభవించిన ఆ పెద్ద మనిషి మతిలేని మనిషా ?!

మమకారం పొంగిపొరలే ఆ చూపులు పిచ్చి చూపులా ?!

'ఇప్పుడావిడ ఎక్కడున్నారు —'

'లేదు వాని మోసానికి బలై ఆత్మహత్య చేసుకుంది —'

ప్రభాకర్ కళ్లు తుడుచుకున్నాడు. నా కళ్లల్లోనూ కన్నీళ్లు తిరిగాయి

'క్షమించండి మా నాన్నగారి తరఫున మిమ్మల్ని క్షమాపణ వేడుకుంటున్నాను మీ కనవసరంగా శ్రమ, మనస్తాపం కలిగించాము ' కన్నీళ్లతో చేతులు పుచ్చుకున్నాడు

నా గుండె బాధతో విలవిల్లాడింది

ప్చ్ మమకారం ఓ మంచి మనసును పిచ్చిదానిగా చేసింది

కుటుంబరావుగారి ఏడుపు యింకా సన్నగా వినబడుతునేవుంది బయటకు లోపలికి వెళ్లే ధైర్యంలేక — తల వంచుకుని గబగబా నడిచి, బస్సెక్కాను

టిక్కెట్టుకోసం డబ్బు తీస్తున్నపుడు — డబ్బుతోపాటు శారద ఫోటో చేతిలోకొచ్చింది వెంటనే షాక్ తిన్నాను

సరిగ్గా రెండు గంటల క్రిందటిదాకా ఎన్నెన్నో తీయని ఊహల్ని రేపిన ఆ రూపం ఆ చూపులు యిప్పుడు గుండెల్ని గుబగుబలాడించాయి

నాకు తెలియకుండానే — ఆ ఫోటోను కిటికీలోనుండి గాల్లోకి వదిలాను

కనుమరుగయ్యేదాకా నిశ్శబ్దంగా చూశాను— శూన్యం నిండిన చూపులతో. ★

డబ్బు తిరిగి యిచ్చే హామీపై 45 రోజుల

ఉచిత ట్రయిల్



జెనీవా ఆల్,వరల్డ్ టూ బ్యాండ్ ట్రాన్సిస్టర్ ఇప్పుడు ఫ్యాక్టరీ ధర **140/-** లకే లభించును (అన్ని చేరి) ఇంటిలో/ప్రయాణంలో చక్కని తోడు రెండు సంవత్సరములు గ్యారంటీ లైసెన్సు అవసరము లేదు ప్రతి గ్రామానికి పట్టణానికి విపిపిలో పంపబడును నేడే మీ ఆర్డరు ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రమే పంపండి

Deepak Enterprises, (W.A.P.)

86, Gobind Nagar,

AMBALACANTT-133001.

Phone : 22795

తెల్ల మచ్చలకు చికిత్స

తీవ్రమైన ఒక పరిశోధన తరువాత తెల్ల మచ్చలను బాగు చేసెందుకు గాను మా మందు కనిపెట్టబడింది చికిత్సను గనుక పూర్తిగా పొందుతే మచ్చల రంగు మారి శరీరానికి మునుపటి రంగు తిరిగి వస్తుంది జబ్బు మొదళ్ళలో నుండి కూడా పూర్తిగా నయమౌతుంది మీరు నిరాశ చెందినట్లయితే తప్పకుండా ఈ చికిత్సను పొందండి మా చికిత్సను పూర్తిగా పొందినట్లయితే ప్రచారణకై ఒక ఫైల్ ఉచితంగా ఇవ్వబడుతుంది రోగుల వయస్సుతో సహా జబ్బు పూర్తి వివారాలను వ్రాయండి

దాంపత్య జీవితాన్ని ఆనందించండి

బాల్యంలో చేసిన పొరపాట్లకు లేక మరి ఏ ఇతర కారణాలకు గాని లోనై సిగ్గుతో మీ బలహీనతను ప్రదర్శించలేక దాంపత్య జీవితంలో ఎటువంటి అనందభరితమైన సుఖాన్ని అనుభవించలేక పోతున్నారా అయితే రహస్యమైన మీ జబ్బు యొక్క పూర్తి వివరాలను వ్రాయండి దాంపత్య జీవితంలో గల నిజమైన సుఖాన్ని అనుభవించేందుకు సలహాలను పొందండి

తెల్ల వెంట్రుకలు మరియు వెంట్రుకలు రాలిపోవుట

జుట్టుకు డై చెయ్యనవసరం లేదు మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్ల వెంట్రుకలు మామూలు నలుపు రంగులోనికి మారి స్థిరంగా నిలుస్తాయి జుట్టు రాలిపోకుండా కాపాడి జుట్టు రాలిన ప్రదేశాన కొత్త జుట్టు వస్తుంది. ఇది మెదడుకు చల్లదనిస్తుంది ఒక కోర్సులో 3 ఫైల్స్ ధర రూ 35/- పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం

SHYAM AYURVED BHAVAN (AP)

P.O. KATRI SARAI (GAYA) PIN : 805 105